[illegible]
Registered No. D-221
రిజిష్ట్రీ సంఖ్య డి-221

[PRICE : Rs. 5.00
మూల్యము: రూ. 5.00

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారముతో ప్రచురించడమైనది

| सं १ | नई दिल्ली | मंगलवार | ९ मार्च, १९९३ | १ फालगुन, १९१४ शक | खण्ड ८ |
| --- | --- | --- | --- | --- | --- |
| No. 1 | New Delhi | Tuesday | 9th March, 1993 | 1st Phalgun, 1914 Saka | Vol. 8 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | మంగళవారము | 9 మార్చి, 1993 | 1 ఫాల్గుణ, 1914 శక | సంపుటము 8 |

## MINISTRY OF LAW AND JUSTICE

## LEGISLATIVE DEPARTMENT

New Delhi, 4th February, 1993/12th Magha 1914 Saka

The translations in Telugu of the following, namely :–

(1) The Payment of Gratuity Act, 1972 (39 of 1972)
(2) The Prisoners Act, 1900 (3 of 1900)
(3) The Indian Treasure Trove Act, 1878 (6 of 1878); and
(4) The Land Acquisition Act, 1894 (1 of 1894) are hereby published under the authority the President and shall be deemed to be the authoritative texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

(శాసన నిర్మాణ విభాగము)

న్యూఢిల్లీ, 4 ఫిబ్రవరి, 1993/12 మాఘ, 1914 శక

ఈ క్రింది చట్టములు అనగా :--

(1) ది పేమెంట్ ఆఫ్ గ్రాట్యూటీ యాక్టు, 1972 (1972 లోని 39వ చట్టము)

(2) ది ప్రిజనర్స్ యాక్టు, 1900 (1900 లోని 3వ చట్టము)

(3) ది ఇండియన్ ట్రెజర్ ట్రోవ్ యాక్టు, 1878 (1878 లోని 6వ చట్టము) మరియు

(4) ది ల్యాండ్ ఎక్విజిషన్ యాక్టు, 1894 (1894 లోని 1వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములు రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములు ఆ చట్టములకు ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఎ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# భారత నిధి నిక్షేపాల చట్టము, 1878

(1878 లోని 6వ చట్టము)

(13 ఫిబ్రవరి, 1878)

నిధినిక్షేపాలకు సంబంధించిన శాసనాన్ని సవరించుటకైన చట్టము.

**ప్రస్తావన.** నిధినిక్షేపాలకు సంబంధించిన శాసనాన్ని సవరించడం ఉపయుక్తమైనందున; ఇందుమూలంగా ఈ క్రింది విధంగా శాసనం చేయడమైనది:-

## ప్రారంభిక

**సంగ్రహనామము** 1. ఈ చట్టాన్ని భారత నిధినిక్షేపాల చట్టము, 1878 అని పేర్కొనవచ్చును.

**విస్తరణ.** ఇది, 1956 నవంబరు 1కి అవ్యవహితపూర్వం భాగం 'బీ' రాజ్యాలలో చేరి యుండిన రాజ్యక్షేత్రాలు మినహా, యావద్భారత దేశానికి విస్తరించును.

2. x x x x x x x x x

**అర్థాన్వయ ఖండం.** 3. ఈ చట్టంలో-

**"నిక్షేపం"** "నిక్షేపం" అనగా నేలలోపలగాని, నేలకు అంటుకొని ఉన్న ఏదైనా వస్తువు లోపలగాని ఉన్నట్టి, ఎంత విలువగలదైనను, ఏదైనా వస్తువు అని అర్థం.

**"కలెక్టరు"** "కలెక్టరు" అనగా (1) జిల్లా బాధ్యతను స్వతంత్రంగా కలిగియున్న ఎవరైనా రెవెన్యూ అధికారి అనియు (2) ఈ చట్టం క్రింద కలెక్టరు కృత్యాలను నిర్వర్తించ డానికి రాజ్యప్రభుత్వం నియమించిన ఎవరైనా అధికారి అనియు అర్థం.

**"సొంతదారు"** ఏదేని భూమిని లేక దానికి అంటుకొనియున్న వస్తువును అంతరణచేయుటకు సంబంధించిన పత్రంలోగల ఏదైనా వినాయింపు క్రింద ఏ వ్యక్తియైనను అట్టి భూమిలోగాని వస్తువులోగాని ఉన్న నిక్షేపానికి హక్కు కలిగియున్నపుడు, ఈ చట్టం నిమిత్తం అట్టి భూమికి లేక వస్తువుకు అతడు సొంతదారైనట్లు భావించవలెను.

## నిక్షేపం దొరికినపుడు ప్రక్రియ

**నిక్షేపం దొరికిన వ్యక్తి నోటీసు ఈయవలసి ఉండుట.** 4. మొత్తంగాని విలువగాని పదిరూపాయలకు మించిన ఏదైనా నిక్షేపం దొరికినపుడెల్లను, అది దొరికిన వ్యక్తి, ఆచరణ సాధ్యమైనంత త్వరగా-

(ఏ) అట్టి నిక్షేపం స్వభావాన్ని మరియు [1]మొత్తం లేక రమారమిగా దాని విలువను

(బీ) అది దొరికిన స్థలాన్ని;

(సీ) అది దొరికిన తేదీని,-

తెలుపుచు కలెక్టరుకు వ్రాతమూలకమైన నోటీసునిచ్చి, ఆ నిక్షేపాన్ని దగ్గరలోనున్న ప్రభుత్వ ఖజానాలో డిపాజిటు చేయవలెను. లేదా ఎప్పటికప్పుడు కలెక్టరు కోరునట్టి సమయానికి మరియు అట్టి స్థలంలో ఆ నిక్షేపాన్ని దాఖలు చేయడానికై కలెక్టరు సబబని తలచునట్టి [2]ప్రతిభూతిని కలెక్టరుకు ఈయవలెను.

---

[1]పరిమాణం. [2]సెక్యూరిటీ.

క్లెయిందారులు హాజరుకావాలని కోరుచు అధిసూచన.

5. 4వ పరిచ్ఛేదం క్రింద నోటీసు అందిన మీదట, కలెక్టరు ఏదైనా పరిశీలన జరుపడం సబబని తలచిననో, అట్టి పరిశీలన జరిపి ఈ క్రింది చర్యలు తీసుకొనవలెను, (అవేవనగా):-

(ఏ) ఈ విషయంలో రాజ్యప్రభుత్వం ఎప్పటికప్పుడు విహితపరచు రీతిగా ఒక అధిసూచనను అతడు- (ఫలానా) తేదీన (ఫలానా .... స్వభావం, *మొత్తం మరియు రమారమి విలువను తెలుపుచు) నిక్షేపం (ఫలానా) స్థలంలో దొరికిందని, ఆ నిక్షేపాన్నిగాని అందలి భాగాన్నిగాని క్లెయించేయు వ్యక్తులందరు, అట్టి అధిసూచనను ప్రచురించిన తేదీకి పిమ్మట నాలుగు మాసాలకంటె ముందుకాకుండా లేక ఆరు మాసాలు దాటకుండా అందు తెలిపినట్టి తేదీన, అట్టి స్థలంలో, స్వయంగాగాని ఏజెంటు ద్వారా గాని కలెక్టరు సమక్షంలో హాజరుకావాలని కోరుచు ప్రచురించవలెను;

(బీ) ఆ నిక్షేపం ఎచట దొరికిందని కలెక్టరుకు తోచునో ఆ స్థలం , అది దొరికిన తేదీన అది దొరికిన వ్యక్తి స్వాధీనంలో కాకుండా మరొక వ్యక్తి స్వాధీనంలో ఉన్నపుడు, కలెక్టరు ఆ వ్యక్తికి కూడ వ్రాతమూలకంగా అటువంటి ప్రత్యేకమైన నోటీసును తామీలు చేయవలెను.

హాజరు కానట్లయితే, హక్కును కోల్పోవుట.

6. అట్టి నిక్షేపానికిగాని అందలి ఏదేని భాగానికిగాని అది దొరికిన స్థలం సొంత దారుగా లేక ఇతర విధంగా హక్కు కలిగియుండి, 5వ పరిచ్ఛేదం క్రింద జారీయైన అధిసూచన ద్వారా కోరినట్లు హాజరుకాని ఏ వ్యక్తియైనను అట్టి హక్కును కోల్పోవును.

కలెక్టరు పరిశీలన జరిపి నిర్ధారణ చేయవలసిన విషయాలు.

7. 5వ పరిచ్ఛేదం క్రింద అధిసూచించిన దినమున కలెక్టరు ఆ నిక్షేపాన్ని తన సమక్షానికి తెప్పించుకొనవలెను, మరియు

(ఏ) ఆ నిక్షేపం ఎవరికి, ఏ స్థలంలో, మరియు ఎట్టి పరిస్థితుల్లో దొరికిందో; మరియు

(బీ) సాధ్యమైనంతమేరకు, అట్టి నిక్షేపాన్ని ఏ వ్యక్తి, ఎట్టి పరిస్థితుల్లో దాచిపెట్టినాడో;

పరిశీలన జరిపి నిర్ధారణ చేయవలెను.

నిక్షేపాన్ని క్లెయించేయు వ్యక్తి దావా వేయటానికి అనుమతించదగు గడువు.

8. కలెక్టరు, 7వ పరిచ్ఛేదం క్రింద పరిశీలన జరిపిన మీదట, సదరు అధి సూచన ద్వారా కోరినట్లు హాజరై అట్టి నిక్షేపాన్ని క్లెయించేయు వ్యక్తిగాని అట్టి వ్యక్తి ఎవరి క్రింద క్లెయిం చేయుచున్నాడో ఆ ఇతర వ్యక్తిగాని ఆ నిక్షేపాన్ని, అది దొరికిన తేదీకి పూర్వం ఒక వంద సంవత్సరాలలోపల, దాచిపెట్టినాడని కలెక్టరు విశ్వ సించుటకు కారణమున్నచో ఆ క్లెయిందారు తన హక్కును నిరూపించుకోవడానికై సివిలు న్యాయస్థానంలో దావా వేయుటకు చాలునని తాను భావించునంత కాలావధి వరకు ఆ కేసు ఆకర్ణను వాయిదా వేయుచు ఉత్తరువు చేయవలెను.

నిక్షేపానికి సొంతదారు లెవరులేరని ఎప్పుడు ప్రఖ్యా నించవచ్చును.

9. కలెక్టరు, అట్టి పరిశీలన జరిపిన మీదట, ఆ నిక్షేపాన్ని అట్లు దాచిపెట్టి నారని విశ్వసించుటకు కారణమేదియు లేనిచో; లేక

8వ పరిచ్ఛేదం క్రింద కాలావధి నియతమైయుండి, కలెక్టరుకు తెలిసినంత వరకు, అట్టి కాలావధి లోపల పైన తెలిపినట్లు దావా ఏదియు వేయనిచో; లేక

అట్టి కాలావధిలోపల ఆ దావా వేయబడి, వాది క్లెయిమును అంతిమంగా త్రోసివేసినచో;

---

*పరిమాణం.

కలెక్టరు ఆ నిక్షేపాన్ని సొంతదారెవరును లేనిదిగా ప్రఖ్యానించవచ్చును.

అట్టి ప్రఖ్యానంపై అపీలు.

ఈ పరిచ్ఛేదం క్రింద చేసిన ప్రఖ్యానంవల్ల వ్యథితుడైన ఏ వ్యక్తి అయినను, ఆ ప్రఖ్యానపు తేదీనుండి రెండు మాసాలలోపల ముఖ్య నియంత్రిక రెవెన్యూ ప్రాధికారికి దానిపై అపీలు చేసుకొనవచ్చును.

అట్టి అపీలుకులోబడి, అట్టి ప్రతియొక ప్రఖ్యానం అంతిమమై నిశ్చాయకమై యుండును.

ప్రఖ్యానం తరువాత చర్యలు.

10. ఏదైనా నిక్షేపం గురించి 9 వ పరిచ్ఛేదం క్రింద ప్రఖ్యానం చేసినపుడు, ఆ నిక్షేపాన్ని, ఇందు ఇటు పిమ్మటగల నిబంధనలననుసరించి అది దొరికిన వ్యక్తికి ఇచ్చి వేయవలెను, లేదా అతనికినీ, అది దొరికిన స్థలం సొంతదారుకును ఇందు ఇటు పిమ్మట నిబంధించినట్లు పంచవలెను.

ఇతర వ్యక్తి ఎవరును స్థలం సొంతదారుగా క్లెయిం చేయనపుడు నిక్షేపాన్ని అది దొరికిన వ్యక్తికి ఈయ వలసియుండుట.

11. ఏదైనా నిక్షేపం గురించి పైన చెప్పినట్లు ప్రఖ్యానం చేసియుండి ఆ నిక్షేపం దొరికిన వ్యక్తికానట్టి మరే వ్యక్తిగాని 5వ పరిచ్ఛేదం క్రింద ప్రచురించిన అధిసూచన ద్వారా కోరినట్లు హాజరై ఆ నిక్షేపం దొరికిన స్థలం సొంతదారుగా ఆ నిక్షేపంలో వాటాను క్లెయిం చేయునప్పుడు, కలెక్టరు, ఆ నిక్షేపాన్ని అది దొరికిన వ్యక్తికి ఇచ్చివేయవలెను.

అట్టి ఒక వ్యక్తి మాత్రమే క్లెయిం చేసియుండి అతని క్లెయిం విషయంలో ఆక్షేపణ ఏదియు లేనపుడు నిక్షేపాన్ని భాగాలుచేసి వాటాలను పక్షకారులకు ఇచ్చి వేయ వలసియుండుట.

12. ఏదైనా నిక్షేపం గురించి పైన చెప్పినట్లు ప్రఖ్యానం చేసియుండి, ఆ నిక్షేపం దొరికిన వ్యక్తికానట్టి మరొక వ్యక్తి మాత్రమే అట్లు హాజరై క్లెయిం చేసినపుడు, నిక్షేపం దొరికిన వ్యక్తి, అట్టి వ్యక్తి చేసిన క్లెయిముకు ఆక్షేపణ చేయనిచో, కలెక్టరు– ఆ నిక్షేపాన్ని అది దొరికిన వ్యక్తికిని అట్లు క్లెయించేయు వ్యక్తికిని ఈ క్రింది నియమం ప్రకారం పంచుటకు చర్య తీసుకొనవలెను (అదేదనగా):–

ఆ నిక్షేపం దొరికిన వ్యక్తి మరియు అట్లు క్లెయించేయు వ్యక్తి ఆ నిక్షేపపు వ్యయనం గురించి అప్పుడు అమలులోనుండు కరారు ఏదియు కుదుర్చుకొననిచో, ఆ నిక్షేపంలో నాల్గింట మూడు వంతులు అది దొరికిన వ్యక్తికిని, మిగతా ఆ క్లెయిం చేయు వ్యక్తికిని కేటాయించవలెను. అది దొరికిన వ్యక్తి మరియు క్లెయించేయు వ్యక్తి ఏదైనా అట్టి కరారును కుదుర్చుకొన్నచో, ఆ కరారు ప్రకారం ఆ నిక్షేపాన్ని వ్యయనం చేయవలెను:

అయితే, ఏ సందర్భములోనైనను కలెక్టరు సబబని తలచినచో, ఏదైనా నిక్షేపాన్ని ఈ పరిచ్ఛేదం ద్వారా ఆదేశించినట్లు పంచుటకు బదులు–

(ఏ) ఆ ఇరువురిలో ఏ ఒకరికైనను అట్టి మొత్తం నిక్షేపంగాని అతని వాటాకు మించిగాని కేటాయించవచ్చును అయితే – ఆ వ్యక్తి వాటాకు లేక సందర్భానుసారంగ అట్లు కేటాయించిన దాని కంటె మించియున్న వాటాకు సమానమైనదిగా కలెక్టరు నియతంచేయు పైకమును అతడు ఆ ఇతర వ్యక్తికొరకై కలెక్టరుకు చెల్లించిన మీదటనే – కలెక్టరు అట్లు కేటాయించవచ్చును; లేక

(బీ) అట్టి నిక్షేపాన్ని లేక అందలి ఏదైనా భాగాన్ని బహిరంగ వేలం ద్వారా విక్రయించి, ఆ విక్రయ రాబడిని ఇందు ఇంతకు పూర్వం విహితపరచిన నియమానుసారం ఆ పక్షకారుల మధ్య పంచవలెను:

అంతేకాక, నిక్షేపం దొరికిన సదరు వ్యక్తిగాని నిక్షేపం దొరికిన స్థలం సొంతదారుగా క్లెయించేయు వ్యక్తిగాని కానట్టి ఎవరైనా వ్యక్తి ఈ చట్టం క్రింద చేసిన ఏదైనా క్లెయిమును కలెక్టరు, 9వ పరిచ్ఛేదం క్రింద తాను చేసిన ప్రఖ్యానం

ద్వారా తోసిపుచ్చినపుడు, అట్లు ఎవరి క్లెయిమును తోసిపుచ్చడం జరిగిందో, ఆ వ్యక్తి 9వ పరిచ్ఛేదం క్రింద అపీలు పెట్టుకొనకుండ రెండు మాసాలు గడచు వరకు లేక అట్లు అపీలుచేసుకొనినయెడల, అట్టి అపీలుకొట్టివేయబడు వరకు అట్లు పంచరాదు.

కలెక్టరు ఈ పరిచ్ఛేదం క్రింద పంపకం చేసినపుడు, అతడు అట్టి పంపకం క్రింద ఆయా పక్షకారులు హక్కు కలిగియున్న ఆ నిక్షేపంలోని భాగాలను లేక వాటికి బదులుగా డబ్బును, వారికి ఇచ్చి వేయవలెను.

స్థలం యొక్క స్వామ్యమును గురించి వివాదం ఉన్నచో చర్యలను నిలుపు చేయవలసి యుండుట.

13. ఏదైనా నిక్షేపం గురించి పైన చెప్పినట్లు ప్రఖ్యానం చేసిన మీదట ఇద్దరు లేక అంతకంటె ఎక్కువ మంది వ్యక్తులు పైన చెప్పినట్లు హాజరై, వారిలో ప్రతి ఒక్కరు ఆ నిక్షేపం దొరికిన స్థలం సొంతదారుగా క్లెయిం చేసినప్పుడు లేక అట్లు హాజరై క్లెయించేసిన ఎవరేని వ్యక్తికిగల హక్కును అట్టి నిక్షేపం దొరికిన వ్యక్తి ఆక్షేపించినప్పుడు, కలెక్టరు, అట్టి నిక్షేపాన్ని అట్టిపెట్టుకొని ఆ విషయాన్ని ఒక సివిలు న్యాయస్థానం పరిశీలన జరిపి నిర్ధారించవలెనను దృష్టితో తన చర్యలను నిలుపుచేయుచు ఉత్తరువు చేయవలెను.

అట్టి వివాదపు పరిష్కారం.

14. అట్లు హాజరై క్లెయించేయు ఏ వ్యక్తియైనను అట్టి ఉత్తరువు తేదీ నుండి ఒక మాసంలోపల, తన హక్కును ప్రఖ్యానించు డిక్రీని పొందుటకై సివిలు న్యాయస్థానంలో దావా వేయవలెను; అట్టి ప్రతి దావాలోను ఆ నిక్షేపం దొరికిన వ్యక్తినీ, కలెక్టరు సమక్షంలో అట్టి క్లెయిమును ఆక్షేపించు వ్యక్తులందరినీ ప్రతివాదులుగా చేయవలెను.

అటు తరువాత పంపకం.

15. అట్టి ఏదైనా దావా వేయబడి, అందు వాది క్లెయిం అంతిమంగా నిరూపించడమైనచో, కలెక్టరు, 12వ పరిచ్ఛేదపు నిబంధనలకు లోబడి, ఆ నిక్షేపాన్ని అతనికిని ఆ నిక్షేపం దొరికిన వ్యక్తికిని పంచవలెను.

పైన చెప్పినట్టి దావా ఏదియు వేయబడనిచో, లేక అట్టి దావాలన్నింటిలో వాదుల క్లెయిములు అంతిమంగా తోసిపుచ్చడం జరిగినచో కలెక్టరు, ఆ నిక్షేపాన్ని అది దొరికిన వ్యక్తికి ఇచ్చివేయవలెను.

నిక్షేపాన్ని ప్రభుత్వం తరఫున ఆర్జించు అధికారం.

16. కలెక్టరు, 9వ పరిచ్ఛేదం క్రింద ప్రఖ్యానం చేసిన పిమ్మట ఎప్పుడైనను, మరియు ఇందు ఇంతకు పూర్వం నిబంధించినట్లు నిక్షేపాన్ని ఇచ్చివేయుటకు లేక పంచుటకు పూర్వం, ఆ నిక్షేప సామగ్రియొక్క లేక అందలి ఏదేని నిర్దిష్ట భాగం యొక్క విలువకు సమానమైన పైకంతోపాటు అట్టి విలువలో అయిదోవంతును, దానికి హక్కు కలిగియున్న వ్యక్తులకు చెల్లించుట ద్వారా ఆ నిక్షేపాన్ని లేక ఆ భాగాన్ని ప్రభుత్వం తరఫున ఆర్జించడానికి తాను ఉద్దేశించినట్లు తన చేవ్రాలుగల వ్రాత ద్వారా ప్రఖ్యానించవచ్చును మరియు అట్టి పైకమును తన ఖజానాలో అట్టి వ్యక్తుల పేర డిపాజిటు చేయవచ్చును; అటు తరువాత అట్టి నిక్షేపాన్ని లేక ఆ భాగాన్ని ప్రభుత్వం ఆస్తిగా భావించవలెను మరియు అట్లు డిపాజిటు చేసిన డబ్బును గురించి వీలైనంత మేరకు అది అట్టి నిక్షేపం లేక భాగం అయి ఉండిన ఎట్లో అట్లే చర్య తీసికొనవలెను.

కలెక్టరు నిర్ణయం అంతిమమగుట సద్భావంతోచేసిన చర్యలకు అతనిపై ఎట్టి దావా ఉండదు.

17. ఈ చట్టం క్రింద కలెక్టరు ఒసగిన ఏ నిర్ణయాన్ని గాని లేక చేసిన ఏ కార్యాన్ని గాని ఏ సివిలు న్యాయస్థానంలోను ప్రశ్నించరాదు. ఇందుమూలంగా ఒసగిన అధికారాలను వినియోగించి సద్భావంతో చేసిన దేనికైనను కలెక్టరుపై ఎట్టి దావాగాని ఇతర చర్యగాని ఉండదు.

కలెక్టరు, సివిలు న్యాయస్థానానికి గల అధికారాలను వినియోగించుట. 1882 లోని 14.

18. ఈ చట్టం క్రింద ఏదేని పరిశీలన జరుపు కలెక్టరు, దావాల విచారణకై సివిలు న్యాయస్థానానికి సివిలు ప్రక్రియా స్మృతి*ద్వారా ఒసగిన ఏ అధికారమునైనను వినియోగించవచ్చును.

---

*ఇప్పుడు సివిలు ప్రక్రియా స్మృతి, 1908 (1908లోని 5) చూడుము.

19. రాజ్యప్రభుత్వం, ఈ చట్టం క్రింద చర్యలను క్రమబద్ధం చేయడానికి ఎప్పటికప్పుడు ఈ చట్టానికి అనుగుణంగా ఉండు నియమాలు చేయవచ్చును. నియమాలుచేయు అధికారం.

అట్టి నియమాలను రాజపత్రంలో ప్రచురించిన మీదట, అవి శాసనంవలె అమలు కలిగియుండును.

## శాస్తులు

20. ఏదైనా నిక్షేపం దొరికిన వ్యక్తి, 4వ పరిచ్ఛేదం ద్వారా కోరినట్లు నోటీసు ఈయనిచో, లేక డిపాజిటు చేయనిచో లేక ప్రతిభూతి ఈయనిచో లేక ఆ నిక్షేపాన్ని గుర్తించడానికి వీలులేనంతగా మార్చినచో లేక మార్చడానికి ప్రయత్నించినచో ఆ నిక్షేపంలో అతనికి అన్యథా హక్కు ఉండెడి వాటా, లేక దానికి బదులు డబ్బు ప్రభుత్వంలో నిహితమగును. నిక్షేపం దొరికిన వ్యక్తి నోటీసు మొదలైనవి ఈయ నందుకు శాస్తి.

మరియు అతడు, మేజిస్ట్రేటు సమక్షంలో దోషస్థాపన జరిగిన మీదట ఒక సంవత్సరం దాక ఉండగల కాలావధికి కారావాసంతో లేక జుర్మానాతో లేక ఈ రెండింటితో శిక్షింపబడును.

21. ఏదైనా నిక్షేపం దొరికిన స్థలం సొంతదారు, 20వ పరిచ్ఛేదం క్రింది ఏదైనా అపరాధమును భారత శిక్షాస్మృతి అర్థంలో దుష్ప్రేరణ చేసినచో, ఆ నిక్షేపంలో అతనికి అన్యథా హక్కు ఉండెడి వాటా, లేక దానికి బదులు డబ్బు ప్రభుత్వంలో నిహితమగును. 20వ పరిచ్ఛేదం క్రింది అపరాధమును దుష్ప్రేరణ చేయు సొంత దారుకు శాస్తి. 1860 లోని 45.

మరియు అతడు, మేజిస్ట్రేటు సమక్షంలో దోషస్థాపన జరిగిన మీదట ఆరు మాసాల దాక ఉండగల కాలావధికి కారావాసంతో లేక జుర్మానాతో లేక ఈ రెండింటితో శిక్షింపబడును.

(అనుసూచి - రద్దు మరియు సవరణచేయు చట్టం, 1891 (1891 లోని 12) లోని పరిచ్ఛేదం 2 మరియు అనుసూచి ద్వారా రద్దు చేయడమైనది.)